**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | సోమవారం 4 నవంబర్ 2024 | పేజీలు :4 వేల : 2.00


## రేషన్ కార్డు ఉన్నవారికి త్వరలోనే సన్న బియ్యం

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**మన వార్త** తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి తర్వాత తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈసారి వరి ధాన్యం 150లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యిందని ఆయన అన్నారు.ప్రోత్సహకంగా సన్న వరి ధాన్యం పండించిన రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు ఆయన. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రోడ్డు %డ%భవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అంత మెజార్టీ ఇచ్చినందుకు ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు.ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10లక్షల రూపాయలు ఉచిత వైద్యం, రూ.18వేల కోట్లతో ఋణ మాఫీ, అన్ని సౌకర్యాలతో అధునాత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు రూపొందిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. భారతదేశంలోనే ఎంతో ప్రతిష్ఠముగా ఇంట్రెగ్రాటెడ్ స్కూల్ మంజూరు చేసాము. సర్వే నెంబర్ 57లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను రూ.200కోట్లతో నిర్మించుకుంటున్నామని మంత్రి వివరించారు. ఈ స్కూల్ లో 4 నుంచి 12వ తరగతి వరకు క్లాసులు జరుగుతాయన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామానికి వచ్చినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్నవారు కాంగ్రెస్ సభ్యులు కారు.. వీరంతా మా కుటుంబ సభ్యులని అన్నారు.

# తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు : కేటీఆర్




**మన వార్త** రాష్ట్రంలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, హక్కుల కోసం పోరాడితే బెదిరిస్తూ సస్పెన్షన్లు చేస్తున్నారని శనివారం ఆయన ట్వీట్చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడుతామని చెప్పారు.హెచ్ఎండీఏ పరిధిలోని గ్రామపంచాయతీ (జీపీ) లే అవుట్లలో ఉన్న వెంచర్లకు రిజిస్ట్రేషన్లను బంద్ పెట్టడం మూరపు చర్య అని కేటీఆర్ అన్నారు. పరిపాలనా అనుభవ లేమితో రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. మొన్నటిదాకా హైడ్రా, మూసీ పేరుతో పేదల గూడును కూల్చేసిన రేవంత్ సర్కారు.. ఇప్పుడు హెచ్ ఎండీఏ పరిధిలోని పేదలను ప్రజలను టార్గెట్ చేసిందన్నారు. వారి ప్లాట్లపైనా ఆర్ఆర్ ట్యాక్స్ను వసూలు చేసేందుకు సిద్ధమవుతున్నదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నో ఏండ్లుగా ఆ ప్లాట్లు ఎంతో మంది చేతులు మారాయని, ఇప్పుడు ప్రభుత్వం వచ్చి ఆ రిజిస్ట్రేషన్లు చెల్లవు.. మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

## శివ సాయి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునికి, పట్టణ అధ్యక్షునికి ఘన సన్మానం



**వేములవాడ,నవంబర్ 03 ( మన వార్త ప్రతినిది)** వేములవాడ పట్టణంలోని శివ సాయి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బుస దశరథం కు మరియు వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా ఎన్నికైన సిద్ధంశెట్టి వేణుకు శివ సాయి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుల వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరం కలిసికట్టుగా ఆర్యవైశ్య అభివృద్ధికి పాటుపడదామని అన్నారు.ఈ కార్యక్రమంలో శివ సాయి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం గౌరవ అధ్యక్షులు నగుభూతు రవీందర్, గంప గౌరీ శంకర్,,పైడి శ్రీనివాస్, అధ్యక్షులు ఎర్రవెల్లి రాజశేఖర్, మరియు ప్రధాన కార్యదర్శి పైడి కృష్ణమోహన్, మరియు కోశాధికారి ఏగిన రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుర రమేష్ , మరియు ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు, మరియు శివ సాయి ఆర్యవైశ్య అభ్యుదయ సంగం పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాల ప్రారంభం కావడంతో మూతపడ్డ

# కేదార్ నాథ్ ఆలయం




**మన వార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్ నాథ్ ఆలయం మూతపడింది. శీతాకాల ప్రారంభం కావడంతో నవంబర్ 3 న ఉదయం 8:30 గంటలకు ఆలయం తలుపులు మూసివేశారు. శీతాకాలంలో ఆలయం మంచులో కూరుకుపోతుంది.ఈ నేపథ్యంలో ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పూజారులు గుడి తలుపులు మూసివేశారు. ఆర్మీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో శివయ్య పంచముఖీ దేవత విగ్రహం శ్రీ ఓంకారేశ్వరాలయం, ఉఖీమఠ్ కు తీసుకుని వచ్చారు. ఈ సమయంలో జై బోలో శంకర్ నినాదాలు చేస్తూ వేలాది మంది భక్తులు స్వామివారి వెంట నడిచారు. వచ్చే 6 నెలల పాటు ఉఖిమఠ్లో పూజలు నిర్వహించనున్నారు.కేదార్‌నాథ్ తో పాటు ఉత్తర కాశీలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యమునోత్రి ధామ్ ఆలయం కూడా నవంబర్ 2 న మూతపడింది. వచ్చే ఆరు నెలల వరకు ఆలయం మూసి ఉంటుంది. యమునా దేవి గుడిని మధ్యాహ్నం 12.05 గంటలకు మూసివేశారు. చార్ ధామ్ లో ఒకటైన బద్రీనాథ్ ఆలయాన్ని నవంబర్ 17 న మూసివేస్తారు. హిమపాతం, శీతాకాలంలో తీవ్రమైన చలి కారణంగా, ఏటా అక్టోబర్ – నవంబర్ మాసాల్లో చార్ ధామ్ లు మూసివేసి వచ్చే ఏడాది 2025 సంవత్సరం ఏప్రిల్, మే నెలల్లో తెరుస్తారు.

## నలుగురు నిండు ప్రాణాలు తీసిన ధాన్యం కుప్పలు

# మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం




మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం పోతారం వద్ద శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్‌ను వాటర్ ట్యాంకర్ కొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.చనిపోయిన నలుగురూ ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం మరింత శోచనీయం. ఆంజనేయులు, లత, సహస్ర, స్వాతి ఈ రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు పోలీసులు గుర్తించారు. ఆంజనేయులు అనే వ్యక్తి తన తమ్ముడి భార్య, పిల్లలను బస్ ఎక్కించడానికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. పోతారం దగ్గర రోడ్డుపై కొందరు రైతులు ధాన్యం ఆరబోశారు. రోడ్డుపై ధాన్యం కుప్పలుగా పోసి ఉండటంతో ఒక వైపు నుంచే వాహనాలు వస్తూపోతూ ఉన్నాయి. బైక్?పై వెళుతున్న ఈ నలుగురినీ ఎదురుగా వచ్చి వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన తహశీల్దార్




ఏసీబీ అధికారులు నవంబర్ 2న లంచం తీసుకుంటున్న తహశీల్దార్ ని పట్టుకున్నారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ తహశీల్దార్ తిరుపతి రూ.12 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు.జైనూరు మండల తహశీల్దార్ దురిశెట్టి తిరుపతికి పోచంలొద్ది పంచాయతీ కార్యదర్శి శేఖర్ సహకరించాడు.పోచంలొద్దికి చెందిన కాంట్రాక్ట్ కేంద్రే సుబోధ్ కాంత్ రూ.9.10 లక్షల బిల్లు పాస్ చేయడానికి తహసీల్దార్ లంచం డిమాండ్ చేశాడు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. బాధితుడు నగదు ఇస్తుండగా.. నిందితులను ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## డిసెంబర్‌లో ఇందిర మహిళా శక్తి

## వారోత్సవాలు: మంత్రి సీతక్క




డిసెంబర్ మొదటి వారంలో ఇందిర మహిళా శక్తి పథకానికి సంబంధించి వారోత్సవాలు నిర్వహిస్తామని మంత్రి సీతక్క తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. సచివాలయంలో శనివారం డీఆర్డీవోలతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్? నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వచ్చే ఐదు నెలల్లో చేపట్టాల్సిన పనులపై జిల్లా అధికారులకు ఆమె దిశానిర్దేశం చేశారు. ప్రతి మహిళ.. స్వయంసహాయక సంఘాల్లో చేరేలా అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ఉపాధి పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలన్నారు. గడువు నిర్దేశించుకుని పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్చి లోపు ఉపాధి హామీ పనుల కోసం రూ.1,372 కోట్ల నిధులు ఖర్చు చేస్తామని, అందుకు అనుగుణంగా డీఆర్డీవోలు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. మహిళలకు ఉపాధి భరోసా, పంట పొలాలకు బాటలు, పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛ భారత్ మిషన్ పనుల కోసం ఉపాధి నిధులు వెచ్చించేలా చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలు, అభివృద్ధి ప్రాతిపదికన పనులు గుర్తించా లన్నారు. ప్రజల భాగస్వామ్యం పెంచేలా విధిగా గ్రామసభలు నిర్వహించాలని, గ్రామస్తుల అభిప్రాయాల మేరకు ఉపాధి పనులను చేపట్టాలని కోరారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, పీఆర్, ఆర్డీ కమిషనర్ అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈవో దివ్య, స్పెషల్ కమిషనర్ షఫి ఉల్లా పాల్గొన్నారు.

## నిరుపేద రైతుకు అండగా ముస్లిం సోదరులు..



**–కిడ్నీల వ్యాధితో బాధపడుతు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వ్యక్తికి 5 వేల రూ . ఆర్థిక సాయం చేసిన చందుర్తి ముస్లిం సోదరులు...**

**చందుర్తి నవంబర్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** చందుర్తి మండల కేంద్రానికి చెందిన నిరుపేద రైతు తోట రమేష్ కిడ్నీల వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. మాత్రాలకు డబ్బులు లేక, కుటుంబ భారాన్ని మోయలేక దీనస్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న. చందుర్తి ప్రముఖ సీనియర్ జర్నలిస్టు రాజు భాయ్ ఆధ్వర్యంలో చందుర్తి ముస్లిం సోదరులు ఐదువేల రూపాయలను తోట రమేష్ కు ఆర్థిక సాయం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. రేక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబ పెద్ద దిక్కు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, మాత్రలకు డబ్బులు లేక ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇబ్బందులు పడుతున్న తోట రమేష్ కుటుంబాన్ని మనసున్న దాతలు ఆదుకొని తమ మానవత్వాన్ని చాటుకోవాలని ఈ సందర్భంగా చందుర్తి సీనియర్ జర్నలిస్టు అజ్జుబాయ్ కోరారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి ఎమెల్సీ శంభీపూర్ రాజు



**దుండిగల్, నవంబర్ 3 (మన వార్త ప్రతినిధి రాజు)** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు శంభిపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం పలు వివాహ వేడుకలకు హాజరవ్వాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షామీర్పేట్ హనుమంతరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సౌడాలమ్మ దేవాలయానికి భూమిపూజ



**గంభీరావుపేట నవంబర్ 3( మన వార్త ప్రతినిధి )**సముద్ర లింగాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సౌడాలమ్మ దేవాలయానికి భూమిపూజ చేసి ముగ్గు పోయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఎక్కలదేవి మహేష్ యాదవ్, మాజీ సెస్ డైరెక్టర్ దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ రామాంజనేయులు, కిషన్ గౌడ్, అంజయ్య యాదవ్, కుంటయ్య యాదవ్,మల్లేశం,మానుక రాములు యాదవ్, ఎల్లం యాదవ్, తిరుపతి యాదవ్, కిషన్ యాదవ్, అనిల్ యాదవ్, మధు యాదవ్, భూమయ్య యాదవ్ యాదవ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం



**– మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్..**

**కుత్బుల్లాపూర్,నవంబర్,03,(మన వార్త)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం: మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో సిసిరోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు తదితర సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## సంక్షేమ నేత ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పలు ఆహ్వానాలు



**కుత్బుల్లాపూర్,నవంబర్,03,(మన వార్త)**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేయగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

## ఒంటిపూట బడులతో కుటుంబ సర్వే కుల గణన నిర్వహించడం విద్యార్థులకు తీవ్ర నష్టం



**వేములవాడ నవంబర్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా పిలుపుమేరకు ఆదివారం రోజున వేములవాడ పట్టణంలో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది. ఇందులో ముఖ్య విషయము ఏమనగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్ మేరకు జిల్లాలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మాత్రమే కుల గణన చేయడం కోసం ప్రాథమిక పాఠశాలలను ఉదయము ఒంటి గంట వరకే నడిపించాలనడం భావ్యం కాదు ఎందుకంటే విద్యార్థుల చదువు లకు ఇబ్బంది ఏర్పడుతుంది. డిసెంబర్ 3న జరిగే నాస్ పరీక్షకు ప్రిపేర్ కావడం చాలా ఇబ్బంది అవుతుంది. దీనికి ప్రత్యేకంగా ఎక్సెస్ ఉన్న ఉపాధ్యాయులతో మరియు మిగతా డిపార్ట్మెంట్ లను ఉపయోగించుకొని ఎన్యుమరేషన్ చేపించాలని కోరుచున్నాము, అలాగే జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ లో చాలామంది ఉపాధ్యాయులకు సీనియార్టీ బేస్ గా కేటాయించబడలేదు జీవో నెంబర్ 25 ని అనుసరించలేదు కాబట్టి దీనిపై మరొకసారి పున సమీక్ష చేయాలని పిఆర్టియు టిఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో విన్నవించుకుంటున్నాము. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిప్ప యాదగిరి, పులి రాజా గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపుకు వర్ధన్,, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మాడిశెట్టి మహేష్, వేములవాడ మండల అర్బన్ రూరల్ మరియు చందుర్తి మండల అధ్యక్షులు ఎల్ కిరణ్ కుమార్, గడప మధుకర్, పుప్పాల శ్రీనివాసచారి, ఎస్ రాం ప్రభు, ఎల్ రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

## డా.రూపాస్ ఉమెన్ హెల్త్ ఫెర్టిలిటీ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**దుండిగల్ ,నవంబర్ 3(మన వార్త ప్రతినిధి రాజు)** దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని బస్ స్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డా.రూపాస్ ఉమెన్ హెల్త్ %డ% ఫెర్టిలిటీ సెంటర్ ను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి,సీనియర్ నాయకులు షామీర్పేట్ హనుమంత్ రావు,మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య,నాయకులు మాదాస్ నవీన్, అనీల్ రెడ్డి,అరుణ్,నిర్వాహకులు డా.రూపా, డా.రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్



**నిజాంపేట్ నవంబర్ 3 (మన వార్త ప్రతినిధి రాజు)** తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. నాపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నవారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నా పై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని వీరేష్ ముదిరాజ్ అన్నారు.

## చింతలపల్లి గ్రామంలో ఓపెన్ జిమ్ సెంటర్ మంజూరు...



**ఎల్కతుర్తి, నవంబర్ 03 (మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్ )** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ సహకారంతో ఎల్కతుర్తి మండలం లోని చింతలపల్లి గ్రామంలో ఓపెన్ జిమ్ సెంటర్ మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్యక్షతన ఈ నూతన జిమ్ము పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ప్రాంగణంలో సామూహిక దీపోత్సవం



**వేములవాడ, నవంబర్ 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):** శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని ఆహ్వానించిన ఈఓ కె.వినోద్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ వారి ఆదేశాలతో రాజన్న ఆలయ ప్రాంగణంలో సామూహిక దీపోత్సవం సందర్భంగా నేటి నుండి నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు రావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఈఓ కె.వినోద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచారి అప్పాల భీమాశంకర్, ప్రధాన అర్చక చంద్రగిరి శరత్,తమ్మలి ముఖ్య అర్చక కట్కూరి వెంకన్న పర్యవేక్షకుకు వరి నర్సయ్య ,అకౌంట్స్ అడ్వైజర్ ఆగం రావు ఉన్నారు.

## బీసీ గర్జన వాల్ పోస్టర్ విడుదల



బీసీ గర్జన సభను విజయవంతం చేయండి. మహమ్మదాబాద్ కేంద్రంలోని ఈనెల 5న బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని బిసి మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. ప్రభాకర్ కోరారు. బీసీ గర్జన వాల్ పోస్టర్ ను మహమ్మదాబాద్ మండలం దేశాయిపల్లి ఎక్స్ రోడ్ లో ఆదివారం ఆరెకటిక నాయకులతో కలసి విడుదల చేశారు. ఈ సభను మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా బీసీ జనగణన సందర్భంగా జిల్లాకు వస్తున్న బీసీ కమిషన్ కు నివేదిక ఇచ్చేందుకు ఈ గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక ఉమ్మడి గండీడ్ మండల అధ్యక్షులు హిరకారి వెంకటేష్ ఉపాధ్యక్షులు శంకర్ జి జే. వీరాజీ ,రాజు,జే.బాల్ రామ్ జీ,జే.హరిలాల్ జి, హెచ్ పవన్, హెచ్ శ్రీనివాస్ మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షుడుని సత్కరించిన రాగిడి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, నవంబర్ 04, మన వార్త** చిలుక నగర్ డివిజన్లోని మల్లికార్జునగర్ కాలనీ లో నూతన సంక్షేమ సంఘం ఎన్నికలలో కొండ అశోక్ చారిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి అధ్యక్షునిగా ఎన్నికైన అశోక్ చారిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీలోని సమస్యల పైన నిరంతరం కృషి చేయాలని అందరి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. కాలనీ అధ్యక్షుడు అశోక్ చారి మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం కాలనీ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్దీ మోహన్, గజ్జల సత్యరాజ్ గౌడ్, కర్పూర సంతోష్, తోట కుమారస్వామి, బొట్టు నరేష్, ఉమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలి...



**-వలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణను ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**

**-రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు..**

**-హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్..**

జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం గోరింటాల, జగదాంబ తండా, రాజేశ్వర్ నగర్, దమ్మన్నపేట, గజసింగవరం లోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం వచ్చిన ధాన్యం సేకరణను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లా లో రైతులు పండించిన ధాన్యం సేకరణకు ఇప్పటికే 222 కొనుగులు కేంద్రాలు ప్రారంభించామని వెల్లడించారు. ధాన్యం రాకను గమనిస్తూ మరిన్ని కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం సరిగా ఉన్న ధాన్యం సేకరణ మొదలు పెట్టాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300 ఉందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, ఆయా మండలాల తహసీల్దార్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర అనారోగ్యానికి గురైన కుటుంబాన్ని పరామర్శించిన రాగిడి



**ఉప్పల్, నవంబర్ 04, (మన వార్త )**


ఉప్పల్, చిలుకనగర్ డివిజన్ కు చెందిన ఏర్ల నర్సి రెడ్డి తీవ్ర అనారోగ్యంతో కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కొరకు వెళ్లారు. వారి ఆరోగ్య పరిస్థితి కుటుంబ సభ్యులతో మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తెలుసుకొని కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేశారని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈరోజు డిశ్చార్జ్ అయిన వారిని పరమర్శించి అన్ని విధాలుగా మీకు అందుబాటులో ఉండి మీకు తోడుగా ఉంటానని ధైర్యాన్ని నింపారు. మరలా తిరిగి మంచి ఆరోగ్యవంతులుగా కావాలని కోరారు. వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు కొండి రాజశేఖర్ రెడ్డి,దాసరి నరేష్ ముదిరాజ్, తోట కుమారస్వామి వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**శాయంపేట మనవార్త (నవంబర్ 03)** శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామానికి చెందిన తాళ్ల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఆదివారం మృతుని ఇంటి వద్దకు వెళ్లి తన కుటుంబ సభ్యులను పరామర్శించి 26 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు వైద్యుల ఆదిరెడ్డి,మోరే రాజయ్య, మోర శ్రీను, కూరాకుల రాజు, బుగులు రవి, గాదం సదయ్య, పోలపల్లి అశోక్, వైద్యుల వెంకట్ రెడ్డి, మూలగుండ్ల సందీప్ రెడ్డి, గంగాడు సుధాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, కోసరి కట్టన్న,పిట్టల సంజీవయ్య, ఎలమంచి జయపాల్ రెడ్డి, మోర నరేష్, భూక్య శ్రీనివాస్, బల్ల రమేష అల్లే కొమురయ్య, బొడిగ కుమారస్వామి,డాక్టర్ సమ్మయ్య, బోయిన పైడి బత్తిని కుమారస్వామి భయగాని రాజు, దూలం చిన్ని ,మాదారపు అభిలాష్ మాదారపు చిరంజీవి కురాకుల సంతోష్ భయగానికి సాంబయ్య ఎలమంచి ఇంద్రారెడ్డి బోనపల్లి చిన్న రాజరెడ్డి మూలగుండ్ల రాజిరెడ్డి మెతుకు సాంబ రెడ్డి మెతుకు ఆదిరెడ్డి కోసరి సమ్మయ్య లోకల్ బోయిన రాజు సామంతుల సురేష్ %తీ%గోగుల రాజిరెడ్డి మాదారం సారయ్య మాదారపు పంగ రాజయ్య శ్రీను మషిక భద్రయ్య తిక్క రమేష రాజయ్య పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన బీసీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 3 (మన వార్తా ప్రతినిధి)**

ఈరోజు కొత్తగూడెం కేసీఓఏ క్లబ్లో జరిగినటువంటి గొల్లగూడెం గ్రామ వాస్తవ్యులు వీర్ల ముత్తయ్య రమాదేవి దంపతుల కుమారుడు సాయి కిరణ్ వెడ్స్ సుస్మిత వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పెద్దలు బీసీ జిల్లా నాయకులు కురుమల శంకర్ రిపోర్టరమంద సాంబశివరావు బీసీ సుజాతనగరమండల అధ్యక్షుడు జక్కుల ఫాల్గుణ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# ఎమ్మెల్సీ పదవికి కోదండరాం గౌరవాన్ని తీసుకువచ్చారు..



**– కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యమకారులకు గుర్తింపు...**

**జమ్మికుంట, నవంబర్ 03( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ ఉద్యమంలో,తెలంగాణ రావడానికి కృషి చేసిన వ్యక్తి కోదండరాం అని,అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించినపార్టీ కాంగ్రెస్ పార్టీ అని,ఎమ్మెల్సీ ఇవ్వడం ద్వారా ఆ పదవికే ఆయన గౌరవాన్ని తీసుకువచ్చారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. ఎమ్మెల్సీ పదవీ పొందిన అనంతరం కోదండరాం తొలిసారిగా హుజురాబాద్ ప్రాంతానికి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు.హుజురాబాద్ పట్టణంలో గల సిటీ సెంట్రల్ హాల్ జరిగిన పౌర సమాజంతో మాట మంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్లపాటు విధ్వంసం జరిగితే పది నెలల్లో జరిగిన విధ్వంసానికి మార్గం చూపిస్తున్నామని,తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఆనాటి ప్రభుత్వం విస్మరిస్తే ఈనాటి మా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వారికి సముచిత స్థానాన్ని అందిస్తున్నామని అన్నారు.విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే ప్రభుత్వం విద్యావంతులైన ప్రొఫెసర్ హరగోపాల్,సూరేపల్లి సుజాత లాంటి వాళ్ళను విద్యాశాఖ అడ్వైసరీ బోర్డులో నియమించామని,ఆకునూరి మురళీ,పి.ఎల్ విశ్వేశ్వర్ లాంటి వాళ్ళను విద్యా కమిషన్ లో నియమించామని అన్నారు.అదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆధునీకరణకు సుమారు రెండున్నర కోట్ల నిధులు కేటాయించామని అన్నారు.గత ప్రభుత్వ హయంలో ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి చేసిన తప్పును మరల చేయకూడదనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్నట్టు ఆలస్యం అయిన త్వరలో జర్నలిస్టుల సమస్యకు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు.సమస్య తెలిసిన కావాలనే జర్నలిస్టులను,ఎల్ఐసి వారిని మోసం చేశారని,ప్రజా ప్రభుత్వంలో ఏలాంటి మోసం చేయకూడదనే ఉద్దేశ్యంతో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓ నీల అలంకరణ పంచ కట్టు వేడుకకు హాజరై చిరంజీవులు ను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 3 (మన వార్త ప్రతినిధి)**

సుజాతనగర్ మండలం గొల్లగూడెంలో నాయకులు ప్రముఖ డాక్టర్ మామిడాల సాంబశివరావు, స్రవంతి దంపతుల కుమార్తె ఓనీల అలంకరణ,కుమారుడి పంచకట్టు వేడుకకు హాజరై చిరంజీవులను ఆశీర్వదించిన రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేంద్రరావు వనమా రాఘవ వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, పెద్దమల్లు నరేందర్,చిట్లూరి సుధీర్ కుమార్, కత్తి బాలకృష్ణ,గురిజాల,సీతయ్య,మాసిని,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవాది లక్ష్మీనారాయణ ను కలిసిన గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులు



**గజ్వేల్ నవంబర్ 03(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పల శారద ను ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ వద్ద ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కాసం నవీన్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ యూత్ అధ్యక్షులు కొమురవెల్లి సంపత్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ది బిక్షపతి, ఆర్యవైశ్య నాయకులు సిద్ది నవీన్, గంగిశెట్టి ఉమేష్, కైలాస ప్రశాంత్, సిరిపురం సత్యనారాయణ, చంద్రశేఖర్, సిద్ది రామచంద్రం,కాశీనాథ్,విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**శంకరపట్నం,నవంబర్ 03(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1986-87 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందరు కలిసి ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనమును నిర్వహించుకున్నారు, ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.37 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులను పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు.

# రైతులను మభ్యపెడుతున్న సీడ్ ఆర్గనైజర్లు..



**-ముందస్తుగా అగ్రిమెంట్ వ్రాయించుకోవడమే మేలు....**

**శంకరపట్నం,నవంబర్ 03(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

రైతులతో ఆడ మగ వరి పెట్టియ్యడం కొరకు సీడ్ ఆర్గనైజర్ లు నానా రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. రైతులకు ప్రతిరోజు మందుతో విందులు ఏర్పాటు చేస్తూ మభ్యపెడుతున్నారని గ్రామాలలో చర్చ జరుగుతుంది. శంకరపట్నం మండలంలోని ఓ గ్రామానికి చెందిన సీడ్ ఆర్గనైజర్ ఆడ మగ వరి సీడ్ పెడితే ఒక ఎకరానికి ముందే రూ..1లక్ష ఆఫర్ చేస్తున్నట్లు గ్రామాలలో చర్చ జరుగుతుంది. సీడ్ కంపెనీలలో ఫుల్ కాంపిటేషన్ ఉండడంతో చాలా మంది ఆర్గనైజర్ లు ప్రాసింగ్ కట్టింగ్,విత్తనం ఖరీదు, పెస్టిసైడ్స్,ఇతర మందులు, హార్వెస్టర్ వరి కోత ఖరీదు,హమాలీ చార్జి, మినహాయింపు చేస్తామని రైతులకు ఆఫర్ చేస్తున్నారు.ఇవన్నీ కటింగ్ లేనప్పుడు ఇంతకాలం రైతుల వద్ద సీడ్ ఆర్గనైజర్లు దోచుకున్న తీరు రైతులు ముక్కున వేలేసుకునేలా చేసింది..?మండలంలోని కొన్ని గ్రామాలలో వరి ధాన్యం పండిన తర్వాత ధాన్యాన్ని కంపెనీలకు తరలించి రైతులకు కోర్టు నుంచి ఐపీ నోటీసులు పంపించి డబ్బులు ఎగవేతకు కారకులైన సీడ్ ఆర్గనైజర్ లు చాలామంది ఉన్నారు. ఇదే విషయంపై మనవార్త ప్రతినిధి మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ ను ఫోన్ లో వివరణ కోరగా..ఆడ మగ వరి విత్తనాలు తీసుకునే రైతులు సీడ్ ఆర్గనైజర్ ల వద్ద ముందుగా లిఖిత పూర్వకంగా అగ్రిమెంటు వ్రాయించుకున్న తర్వాతనే సీడ్ విత్తనాలు తీసుకోవాలని తెలిపారు.తర్వాత ఇబ్బందులకు గురవ్వాల్సి వస్తుందని తెలిపారు.దిగుబడి తక్కువగా వచ్చే విత్తనాలు ఇచ్చి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పరకాల నియోజిక వర్గ కుల గణన విస్తృత స్థాయి అవగాహన సదస్సు



**నవంబర్03బీ నడికుడ(మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)**


పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డిహొ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కులగణ సర్వేపై అవగాహన పరకాల నియోజికవర్గ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గార్మి పండుగ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**నవంబర్ 3 (మన వార్త ప్రతినిధి)**
కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ టెంపుల్ దగ్గర 9 సంవత్సరాలుగా గార్మి షరీఫ్ పండగ ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా అన్నదాన కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటాగ్యార్మిపండుగను ఎంతో సంతోషంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ప్రతి ఒక్కరూ మొహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని కల్వకుర్తి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ఏజాజ్. మైనార్టీ నాయకుడు మసూద్.రేష్మ బేగం.16వ వార్డు కుమ్మర్ వాడి(ఓల్డ్ సిటీ) సభ్యులు సలాం.అవెజ్.అబ్బు.సమీర్.జాబర్.ముజ్జు.ఖాజా.అజర్.ఖాదర్.ఆసిఫ్.గ్యాస్. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం..



**జమ్మికుంట, నవంబర్ 03( మన వార్త ప్రతినిధి):**
గురుకుల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ బ్లాక్-బి అధ్యక్షులు మలుగూరి సదయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు.జమ్మికుంట గాంధీ చౌక్ లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే వసతి గృహాలు, రెసిడెన్స్ స్కూల్లో, బీసీ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మైనార్టీ గురుకుల పాఠశాలలో పిల్లలకు మూడవ తరగతి నుండి పీజీ విద్యార్థుల వరకు మెస్ చార్జీలు పెంచినందున, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు ప్రణవ్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మదన్ రావు, ఫిషర్మెన్ నాయకులు పింగిలి రాకేష్ మరియు బండి మల్లేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి రవీందర్, సతీష్ రెడ్డి, బుర్ర కుమార్ గౌడ్, దుగ్గల భాస్కర్, ఇమ్రాన్, తిరుపతి శ్రీనివాస్, గుల్లి జపానియా, దొడ్డే సదానందం, తోట సప్న,బుడిగే శ్రీకాంత్, మరియు సుమన్, చంచల శ్రీనివాస్,పందిళ్ళ శంకర్, మైస సాంబయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో విద్యకు అధిక ప్రాధాన్యత




**హుజురాబాద్,నవంబర్03( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,పేద విద్యార్థులు నాణ్యమైన విద్య అందుకోవాలనేదే తమ ప్రభుత్వ అభిమతమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురుకుల పాఠశాల విద్యార్థులను ప్రణవ్ నాయకులతో కలిసి మాట్లాడారు.ప్రభుత్వ హాస్టల్లో చదివే పేద విద్యార్థిని,విద్యార్థులకు ప్రతినెల చెల్లించే డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు.ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అనేక ఇబ్బందులు గురి చేసిందని గుర్తుచేశారు.తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సమస్యలు ఒకొకటిగా తీరుస్తూ వారికి అండగా ఉంటూ,విద్యారంగంలో ఉద్యోగాల కల్పనలో ముందు ఉంటామని అన్నారు.

## కాకతీయ డిగ్రీ కళాశాలలోఎస్సీ ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ వార్షికోత్సవం



**హనుమకొండ నవంబర్3(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** కాకతీయ డిగ్రీ కళాశాల హనుమకొండ లో ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ అనివర్సరీ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మరియు కార్యదర్శి గుంటి రవి అధ్యక్షత వ్యవహరించరు ముఖ్య అతిధులుగా వరంగల్ జిల్లా డిఐఓ మాధవరావు మరియు డిగ్రీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు సంజీవయ్య గారు ఆసిఫాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామదాసు. మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు అంబేద్కర్ ఆశయాల కోసం ఆరాటపడి పనిచేయాలని, ఎస్సీ ఎస్టీ విద్యార్థుల ,ఉద్యోగుల సంక్షేమం కోసం వచ్చే ఒడదొడుకులను అధిగమిస్తూ సంఘం బలోపేతం కోసం పని చేసి హక్కుల సాధన పోరాటం కొనసాగిస్తూ ఉన్నత స్థానానికి చేరాలని అన్నారు.

## కాకతీయ మహానంది 2024 ఆవార్డుకు ఎంపికైన శాంతరామ్ కర్ణ



**హసన్ పర్తి నవంబర్ 03(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** శనివారం రోజున నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణం పబ్లిక్ గార్డెన్ హనుమకొండలో అంజలి మీడియా ఫౌండేషన్, అందరి టీవీ 10వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేస్తున్న మహనీయులకు కాకతీయ మహానంది- 2024 అవార్డుల ప్రధానోత్సవం చైర్మన్ కామిశెట్టి రాజు ఆధ్వర్యంలో అందజేశారు. కాకతీయ మహానంది''-2024 అవార్డులో భాగంగా సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి, హనుమకొండ జిల్లా ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ప్రముఖ స్వామీజీ శ్రీ లక్ష్మీనారాయణ గురూ భవాని, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, డాక్టర్ అనితా రెడ్డి హాజరైనారు. ఆకుతోట శాంతారామ్ కర్ణ గత 30 సంవత్సరాలుగా సుజాత విద్యా నికేతన్ పాఠశాల విద్యారంగంలో, పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో అనేక పర్యావరణహిత కార్యక్రమాలు మట్టి వినాయక విగ్రహాల తయారీ ఉచిత పంపిణీ, గ్రీన్ దీవాలి, గ్రీన్ హెూలీ, వాటర్ కన్జర్వేషన్ ప్రోగ్రాం, గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ప్రోగ్రాం, హరితహారం కార్యక్రమం ద్వారా సుమారు 30 వేల మొక్కలు నాటడం, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు గాను గుర్తింపుగా జాతీయస్థాయిలో ఆరుసార్లు పర్యావరణ మిత్ర అవార్డును అందుకున్నారు. అంతేకాకుండా ఇద్దరూ రాష్ట్రపతులు ఏపీజే అబ్దుల్ కలాం, ప్రణబ్ ముఖర్జీ, ఇద్దరు గవర్నర్ల తమ్మిల సై సౌందర్య రాజన్, బండారు దత్తాత్రేయ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, కేంద్ర మంత్రులచే ఇతర ప్రముఖులచే అవార్డులు, ప్రశంసలు అందుకున్న భారత దేశంలోనే ఏకైక పాఠశాల సుజాత విద్యా నికేతన్ హై స్కూల్ హసన్ పర్తి, సుమారు 50 సార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు 60 వేల బహుమతులు పాఠశాలకు రావడంలో కృషి చేసినందుకు గుర్తింపుగాను కాకతీయ మహానంది అవార్డును ప్రధానం చేస్తున్నట్లుగా అంజలి మీడియా ఫౌండేషన్, అందరి టీవీ వారు అవార్డు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ రావడం గర్వకారణమని పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## చిన్న చింతకుంట మండలం అమ్మపూర్ గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు



శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా చిన్న చింతకుంట మండల పంచాయతీ అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తో పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నాయి. జాతరలో ప్లాస్టిక్ కవర్స్ నిషేధించడమైనది.

## విద్యార్థుల మేస్ చార్జీల పెంపు మంచి పరిణామం



**-మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు...**
**-బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘాలు...**
**కరీంనగర్,నవంబర్ 03( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ధరల ప్రకారం గురుకుల హాస్టల్ విద్యార్థుల పేమెంట్ చార్జీలు పెంచాలని తాము గత ఎనిమిదేళ్లుగా చేస్తున్న పోరాటం నేడు ఫలించిందని విద్యార్థుల చార్జీలను ఒకే దఫా 40 శాతం పెంచినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెస్ చార్జీలు పెంపును హర్షిస్తూ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు పూల బొకే ఇచ్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు మెస్ చార్జీలు గత ప్రభుత్వం పెంచకపోవడంతో చాలీచాలని ఆహారంతో సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు పస్తులుండి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ధరలు 100 శాతం పెరిగినప్పటికీ మిస్ చార్జీలు మాత్రం 20 శాతం కూడా పెరగకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం దొరకక చాలీచాలని హర కొరక వసతులతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి పాలయ్యారని బిసి సంక్షేమ మరియు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడిలు , నిరసనలు తరగతుల బహిష్కరణల లాంటి పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఈ పోరాటాల మూలంగానే సమస్యను గుర్తించిన ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకొని ఒకే సారి 40 శాతం పెంచడం శుభ పరిణామమని అన్నారు. భవిష్యత్తులో పెరిగే ధరల ప్రకారం ప్రతి ఏటా ఎప్పటికప్పుడు ఉద్యోగుల జీతభత్యాలు పెంచిన విధంగానే మెస్ చార్జీలను పెంచుతూ అందుకు సరిపడే బడ్జెట్ ను విడుదల చేయాలని దొగ్గలి శ్రీధర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే కాస్మెటిక్ చార్జీలను పెంచడం అభినందనీయమని అన్నారు. ఇదే సమయంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాల సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంతేకాక అప్పటి ప్రభుత్వం కరీంనగర్ లోని సప్తగిరి కాలనీ లో కేటాయించిన భూమిని బిసి భవనం మరియు ఆడిటోరియం వెంటనే నిర్మించాలని, జ్యోతిబాపూలే మైదానంలో మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్ తో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్న జవహర్లాల్ నెహ్రూ విద్యాసంస్థల పూర్వ విద్యార్థులు



**వేములవాడ నవంబర్ 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ: ప్రముఖ విద్యా సంస్థ అయిన జవహర్లాల్ నెహ్రూ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జవహర్లాల్ నెహ్రూ బీఈడీ కాలేజీలో జరగడం జరిగింది ముక్తేశ్వరి ఫౌండేషన్ అవార్డు ప్రధాన ఉత్సవంలో జవహర్లాల్ నెహ్రూ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు అందరూ కలుసుకోవడం జరిగింది. విద్యార్థులందరూతమఉపాధ్యాయులను కలిసి వారితో గతంలోని అనుభవాలను నెమరు వేసుకున్నారు తమ గురువులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలియజేశారు